



క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 3 -04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ.. అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి..

- సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి

6లో

# నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

- నీటి ఎద్దడి లేకుండా తక్షణమే సమస్యను పరిష్కరించాలి
- భాజపా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అన్ని వార్డులకు అందజేయాలి
- మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం
- భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి




**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో తీవ్రతరమైన మంచినీటి సమస్యపై బీజేపీ నాయకులు ఉద్యమం మొదలు పెట్టారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షురాలు కడారి కల్పన నాయకత్వంలో స్థానిక మహిళలంతా కలిసి ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. పట్టణంలో నెలకొన్న మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి

మిగతా 2లో




# శ్రీరామనవమి తిరుకల్యాణం కి బియ్యం వితరణ.

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 02:** ఏప్రిల్6 వ తేదీన దక్షిణ అయోధ్య భద్రాచలం లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి తిరు కళ్యాణమునకు విచ్చేసిన భక్తులకు అన్నదాన నిమిత్తం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని ఏఐడి ఇండియా ఫౌండేషన్ 20 బస్తాలు బియ్యం(5 కింటాళ్ల )ని భద్రాచలం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి రమాదేవి కి జేడీ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయఈఓ మాట్లాడుతూ జేడీ ఫౌండేషన్ కి, అమెరికా లో ఉన్న కూడా భద్రాచలం దేవస్థానం కి బియ్యం అందించిన




ఏఐడి ఇండియాఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. జేడీ ఫౌండేషన్ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, భద్రాచలం పేరు ని నలు దిక్కు లా చాటుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్సి, సునీత, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

ట(మొదటి పేజీ తరువాయి)



మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక మహిళలు, బీజేపీ నాయకులు ర్యాలీగా వెళ్లి.. స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో మంచినీటి సమస్య ఏర్పడి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారని గతంలోనే మున్సిపల్ కార్యాలయంలో విన్నవించడం జరిగగిందన్నారు. అయినప్పటికీ అధికారులు ఇంతవరకు ఈ సమస్యను పరిష్కరించకపోవడంతో.. మహిళలు రోడ్డెక్కారని తెలిపారు. మండు వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చేయాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీళ్లు 20 వార్డులకు సరఫరా చేయాలని కోరారు. మంచినీటి సమస్యను పరిష్కారం చేయకపోతే 500 మంది మహిళలతో కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదవుల కోసమే తపిస్తున్నారు తప్ప..ఏ పని చేయడం లేదని ఆరోపించారు. నాకు హోంశాఖ పదవి వస్తే తప్ప నేను మునుగోడు ప్రజలను కలుసుకోలేను అన్న ధోరణిలో రాజగోపాల్ రెడ్డి ఉన్నారని విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడు తప్ప ప్రజా సమస్యల మీద రాజగోపాల్ రెడ్డి ఎప్పుడూ దృష్టి సారించలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, రమనగోని శంకరయ్య, కైరంకొండ అశోక్, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఆలే చిరంజీవి, రమనగోని దీపిక, పాలకూర్ల జంగయ్య గౌడ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఊడుగు యాదయ్య గౌడ్, కాసుల వెంకటేశం, రాధారపు సత్తయ్య, కడవేరు పాండు, చిలువేరు దుర్గయ్య, కట్ట కృష్ణ, గోషిక పురుషోత్తం, తడక సురేఖ, గోశిక నీరజ, ఊడుగు విజయలక్ష్మి, ముత్యాల పుష్ప, వనం ధనంజయ, కడారి ఐలయ్య, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, అమృతం దశరథ, బడుగు కృష్ణ, ఉబ్బు ఆంజనేయులు, బుడ్డ సురేష్, పాలెం అశోక్, కంచర్ల సరిత, వనం జయశ్రీ, గుజ్జుల సునీత, ఎడ్ల నిర్మల, ఊదరి శారద, భత్తిని విజయలక్ష్మి , బొడ్డు రేణుక, దిండు భాస్కర్, పబ్బు వంశీ, ఉష్కాగుల నాగరాజు, ఊదరి రంగయ్య, శ్రీధర్, ఒరగంటి భాను, వంగాల రామాకాంత్, ఇటుకల దామోదర్ రెడ్డి, బాతరాజు ప్రవీణ్, చేకూరి సాయి, చెరుకు శివ, గోశిక భావనారుషి, బొడ్డు మల్లేశం బొల్లమోని శ్రీశైలం గట్టు మొగలయ్య, కానుగు శేఖర్, కానుగు కొండల్, వివిధ వార్డుల్లోని మహిళలు పాల్గొన్నారు.

## పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

**- మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు అన్నారు. బుధవారం కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ప్రారంభించారు. ప్రతి పేదవాడు కడుపునిండా, సన్న బియ్యంతో భోజనం చేయాలనే మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పేదలకు అంద జేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి, ఎస్సి సెల్ అధ్యక్షులు మహేందర్, మాజీ వార్డు మెంబర్స్ బాల్ జంగయ్య, బాలమైసయ్య, కూన జయమ్మ, సాయమ్మ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాప మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, మొక్తాల బాల్ జంగయ్య, డీలర్ రాములు, ఎముక రాము, డొక్కాజంగయ్య, రాజు, కోటేష్, ఆనంద్, యాదయ్య, చిన్న జంగయ్య, అంజయ్య, శివ, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం: కాట శ్రీనివాస్ గౌడ్



**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి:** రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదలకు వరమని పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో లబ్ధిదారులకు ఆరు కిలోల చొప్పున బియ్యం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఈ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని, పేదలు నాణ్యమైన బియ్యం అందుకునేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

## ట్రైన్ కింద పడి కానిస్టేబుల్ ఆత్మహత్య




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** ట్రైన్ కింద పడి కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఖమ్మం జిల్లాలో మంగళవారం చోటుచేసుకుంది. నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బండి కృష్ణ (39) మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు.దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు కృష్ణ కోసం వెతకగా అప్పటికే ట్రైన్ కింద పడి మృతి చెందాడు. మృతుడు స్వస్థలం వైరా మండలం రెబ్బవరం.



## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్థంతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణ కేంద్రంలో బహుజన సామ్రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క 316వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కనకదుర్గ అమ్మవారి గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ పాపన్న ఆశయాల సాధన గురించి మాట్లాడినారు ఈ కార్యక్రమానికి చిట్యాల గౌడ సంక్షేమ సంఘ అధ్యక్షులు మారగోని రమేష్ గౌడ్, కోశాధికారి రేగులగడ్డ నరసింహ గౌడ్, నకిరేకల్ నియోజకవర్గ సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మికుల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాసు గౌడ్, ప్రధాన కార్యదర్శి కాసుల సత్యనారాయణ గౌడ్, చిట్యాల మండల సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మికుల అధ్యక్షులు పంతంగి వెంకన్న గౌడ్, చిట్యాల పట్టణ సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మికుల అధ్యక్షుడు ఉయ్యాల మల్లేష్ గౌడ్, పట్టణ గౌడ పెద్దలు పొన్నం లక్ష్మయ్య గౌడ్,దేశగాని బాలరాజు గౌడ్, కాసుల రాములు గౌడ్, కాసుల శంకరయ్య గౌడ్, గుండాల సత్తయ్య గౌడ్, పల్లె వెంకన్న గౌడ్, కల్లెం నరేందర్ గౌడ్ , మార్క నరసింహ గౌడ్, కొమ్మాగాని కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి



**క్రైమ్ మిర్రర్,మంగపేట :** ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు జర్నలిస్టు సంక్షేమం పై దృష్టి సారిస్తామని ఎన్నికల సమయంలో హామీలే తప్ప నేటికీ ఆ హామీలు నెరవేర్చలేదని మండల వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు కటుకూరు సాంబశివరావు అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించిందని ప్రస్తుత ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో జర్నలిస్టులు ఉన్నారని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి హామీలను త్వరితగతిన నెరవేర్చి ఆదుకోవాలన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించడంలోను జర్నలిస్టులదే కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు.ఎన్నో సంవత్సరాలుగా అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వాలు ప్రకటనలు చేయడంతో విని ఆనందపడటం తప్ప నేటికీ ఒరిగిందేమీ లేదని గతంలో ప్రతిపక్ష శాసన సభ్యురాలుగా ధనసరి అనసూయ (సీతక్క) ఉన్నప్పుడు స్థానిక జర్నలిస్టులకు అండగా నిలిచి కేటాయించాల్సిన భూమిని సైతం పరిశీలించారని కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడడంతో మరింత జాప్యం నేటికీ కొనసాగుతుందన్నారు. మంత్రి సీతక్కకు ఈ విషయం పై పూర్తి అవగాహన ఉన్నందున మరికొంత దృష్టిసారించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషించే జర్నలిస్ట్ లను హక్కున చేర్చుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ముఖ్యమంత్రి తరువాత మంత్రి మండలిలో అంత ప్రాధాన్యత గల నాయకురాలిగా ఈ ప్రాంత శాసన సభ్యురాలే కావటంతో మొదటగా ములుగు జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవుతాయని నేటికీ ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రంలో కొందరు నాయకులు తమ నియోజకవర్గాలలో ఇదివరకే పరిష్కార మార్గాలు చూపారని దీనిపై ప్రజా ప్రభుత్వం దృష్టి సారించి మండలంలో అర్హత కలిగిన జర్నలిస్టుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**క్రైమ్ మిర్రర్,మంగపేట :** అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నారు.రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు రూ.60,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పార్టీ నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు.అనంతరం జయరాం రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరవేస్తుందని వ్యాఖ్యానించారు.మండల వ్యాప్తంగా ప్రజలు ప్రమాదాలకు గురైన, అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చేరిన తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గం,బ్లాక్ కాంగ్రెస్,మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు ఏర్పాటు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీ లోని నాలుగో వార్డు అయిన జంగాల కాలనీలో మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎస్డిఎఫ్ నిధుల నుండి సీసీ రోడ్డు మంజూరు కావడం జరిగింది అట్టి రోడ్డును బుధవారం వేయించడం జరిగింది. కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్,మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,నల్గొండ ట్రస్మా అధ్యక్షుడు డా..కోడి శ్రీనివాసులు ,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగు రామ్మూర్తి , ఇరిగి వెంకటేశం, బెల్లంకొండ శేఖర్,వెంకటేష్, కిరణ్ కుమార్,ఇరిగి ప్రశాంత్, ఇరిగి శంకర్ , పర్వతం బాలకృష్ణ పర్వతం నర్సిహ్మ పర్వతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన "పది" పరీక్షలు

**విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి - డిఇఓ రమేష్ కుమార్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయని, చివరి పరీక్ష సాంఘిక శాస్త్రం పరీక్షను పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన పరీక్షను ఉదయం 9:30 నుంచి 12.30 గంటల వరకు పరీక్ష జరిగిందని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ఆయన బుధవారం కల్వకుర్తి పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి కేసులు నమోదు కాకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఉదయం 8 గంటలకు కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నుండి సెట్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్మెంట్



అధికారులతో నేటి పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.

# ఊరుకొండ పేట అత్యాచార కేసులో నిందితులకు రిమాండ్

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** దిశ సంఘటన మరువక ముందే రాష్ట్రంలో మరో దారుణం చోటు చేసుకోవడం సంచలనంగా మారింది..నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట లో మార్చి 29 వ తేదీ శనివారం దైవ దర్శనానికి వచ్చిన మహిళ పై సామూహిక అత్యాచారం ఘటనలో ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కల్వకుర్తి డిఎస్పీ కార్యాలయంలో బుధవారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారని, కల్వకుర్తి డివిజన్ పరిధికి చెందిన పోలీసులు మొత్తం కేసు విచారణ ముమ్మరం చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాధితురాలు సోమవారం ఉదయం ఊర్కొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు..వెంటనే కల్వకుర్తి సీఐ నాగార్జున, ఊర్కొండ ఎస్సై కృష్ణ దేవరాయ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేయాల్సిందిగా సీనియర్ అధికారి కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లుకు సూచించారు. కేసు దర్యాప్తు ప్రారంభం కాగానే విచారణ చేపట్టి కేసుకు సంబంధించిన పూర్తి ఆధారాలు సీసీ కెమెరాల పుటేజ్ ద్వారా, ఫోన్ల ద్వారా గ్యాంగ్ రేప్ లో ఉన్న ఏడు మంది నిందితులను గుర్తించి అరెస్టు చేశామని ఎస్పీ తెలిపారు. ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రతి శనివారం, మంగళవారం రోజు భజనలతో కూడిన పూజలు జరుగుతాయని, చాలా మంది భక్తులు అక్కడే పడుకుంటారని తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన బాధితురాలు వాళ్ల బంధువుతో కలిసి శనివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో దేవాలయానికి వచ్చిందన్నారు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో ఆలయ సమీపంలో ఆమె బంధువును కట్టేసి మహిళపై ఒకరి తర్వాత ఒకరు అత్యాచారం చేసినట్లు పేర్కొన్నారు. అత్యాచారం అనంతరం విషయం బయటికి చెబితే ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని, చంపేస్తామని బాధితురాలిని బెదిరించినట్లు తెలిపారు. బాధితురాలు ఆలయ ప్రాంగణంలో రాత్రి 2, 3 గంటల సమయం వరకు ఉండి, ఊరికి వెళ్లి పోయిన తర్వాత సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసు విషయంలో తెలంగాణ ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని అందుకే మల్టీజోన్ ఐజీ సత్యనారాయణ గారు ఈ కేసు విషయంలో విచారణ జరపాలని సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. గ్యాంగ్ రేప్ కేసులో ఉన్న ఏడుగురు నిందితులు 20 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల వయసు వరకు ఉన్నారని, వారిపై క్రైమ్ నెం:34/2025 70 (1 గ్యాంగ్ రేప్), 351, 310 కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసిన వారిలో మారుపాకుల ఆంజనేయులు, సాధిక్ బాబా, వాగుల్దాస్ మణికంఠ, కార్తీక్,.మట్ట మహేష్ గౌడ్, హరీష్ గౌడ్, మట్ట ఆంజనేయులు ఉన్నారని చెప్పారు. తెలంగాణ డీజీపీ జితేందర్ ఈ కేసు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ కేసు విషయంలో కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ లు నాగార్జున, విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సైలు కృష్ణ దేవరాయ, మాధవ రెడ్డి, కురుమూర్తి సబ్ డివిజన్ పోలీసులు కేసు విచారణ విజయవంతంగా పూర్తి చేసి, ఏడుగురు నిందితులను జైలుకు పంపే విధంగా పని చేసిన వారికి జిల్లా పోలీస్ శాఖ తరుపున అభినందనలు తెలుపుతున్నట్లు ఎస్పీ చెప్పారు. వీరితో పాటు మరి కొన్ని ముఠాలు ఉన్నాయని, వారిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నామని తెలిపారు. నిందితులకు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది అని ఎస్పీ వెల్లడించారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం కార్పొరేట్లకు ధారదత్తం చేసే అనాలోచితమైన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



**భువనగిరి, ఏప్రిల్ 02(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం కార్పొరేట్లకు ధారదత్తం చేసే అనాలోచితమైనా నిర్ణయాన్ని వెనుక తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలోని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నామని అన్నారు. బుధవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జగ్జీవన్ రామ్ చౌరస్తా, భువనగిరిలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్బంధం, అక్రమ అరెస్టులను ఖండిస్తూ " రాస్తారోకో " కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సీ.యూ లో భూముల వేలాన్ని ఆపాలని, ఓయూలో అప్రజాస్వామిక సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలని కోరారు. యూనివర్సిటీ భూములు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. ఆ భూములను కార్పోరేట్ శక్తులకు అప్పగించి యూనివర్సిటీ మూలాలను దెబ్బతీయవద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలతో పాటు అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ఏడో గ్యారంటీ అయినా ప్రజాస్వామ్యం కూని అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా చేస్తున్న పోరాటాన్ని పోలీసులను ఉపయోగించి ఎందుకు నిర్బంధిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను, అడవులను బుల్డోజర్లను పంపి చదును చేస్తుంటే అక్కడ ఉన్న పక్షులకు, జంతువులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వెలిబుచ్చారు. పర్యావరణానికి నష్టం కలిగించే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సెంట్రల్ యూనివర్సిటీ చెందిన 400 ఎకరాల భూమి వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, అక్కడ విధించిన 144 సెక్షన్ ను, విద్యార్థులపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని నర్సింహ, అనురాధ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండమడుగు నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య, మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు, సిపిఎం నాయకులు బొడ్డు కిషన్, ఈర్ల రాహుల్, నేహాల్, శానగొండ రాము, బందారు శ్రావణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి యు భూముల విషయంలో కాంగ్రెస్ సర్కార్ పునరాలోచన చేయాలి

**-తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థుల పైన, విద్యార్థి సంఘాల పైన పోలీసుల లాఠీచార్జ్ హేమమైన చర్య అని.. హెచ్ సి యూ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు, బీ ఆర్ ఎస్ వి దారమని గణేష్ అభిప్రాయపడ్డారు. కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో దారమోని గణేష్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇందిరమ్మ ప్రజాపాలన పేరుతో హెచ్ సి యు క్యాంపస్ లోని 400 ఎకరాల బయో డైవర్సిటీ స్థలాన్ని బుల్ డోజర్లు మట్టికరిపిస్తున్నాయి. హైదరాబాద్ కు పశ్చిమ కంఠం అయినటువంటి కంచ గచ్చిబౌలి లోని 400 వందల ఎకరాల ప్రకృతి హరితహారాన్ని నాశనం చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి అరాచకానికి వొడిగట్టారని మండిపడ్డారు. తప్పు అని ప్రశ్నిస్తున్న విద్యార్థుల పైన విషం కక్కే విధంగా పోలీసులు చేత దాడులు చేపిస్తూ అక్రమ కేసులు బానాయిస్తూ జైల్లో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకత్వం, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు గాంధీ భవనాన్ని, సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని వేల మంది విద్యార్థులతో ముట్టడిస్తామని హెచ్చరించారు. హైడ్రా పేరిట పేద, సామాన్య ప్రజల మీద బుల్ డోజర్లు పెట్టి వారి ఇండ్లు కూలగొట్టి, లగచర్ల లో రైతుల భూములను అక్రమంగా లాక్కొని ఇప్పుడు హెచ్ సి యు లోని 4 వందల ఎకరాల యూనివర్సిటీ భూమి అమ్మాలని అర్ధరాత్రి జేసీబీ లు పంపడం దుర్మార్గపు చర్యగా చెప్పారు. సమావేశంలో నాయకులు యాదయ్య గౌడ్, విష్ణు, అల్లుడు కృష్ణ, శ్రీశైలం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వీరుడు సర్వాయి పాపన్న

**- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు**

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగిర్దారుల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడతను. దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు. బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు , మొగులాయి అరాచకాల్ని ఎదురించిన అభినవ శివాజి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా గౌడ యువజన సంఘము ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, గౌడ సంఘము అధ్యక్షుడు చింతకింది అంజయ్య గౌడ్, గౌడ సంఘము నాయకులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, బొడిగె బాలకృష్ణ గౌడ్, దిండు భాస్కర్ గౌడ్, సందగళ్ళ సతీష్ గౌడ్, ఊడుగు రమేష్ గౌడ్, తొర్పునూరి రవి గౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్, ఉప్పాగుల నాగరాజు గౌడ్, మాధగోని శేఖర్ గౌడ్, చెవగాని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## ఆలయ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం చేసిన- గొంగిడి సునీత దంపతులు

**సునీత ను సన్మానించిన ట్రస్టు సభ్యులు**

**రాజాపేట, ఏప్రిల్ 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో శివాలయం వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఆలయ పూజారి చంద్రశేఖర్ వేద ఆశీర్వాదం ఇచ్చి అభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు నిర్వాహకులు సునీత మహేందర్ రెడ్డి కి సన్మానం చేసి ప్రతిమ గల ఫోటో బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ వారు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణం కోసం ఆర్థిక సహాయం చేసిన గొంగిడ దంపతులకు వారు ను ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, జలసాధన సమితి మండల ఎర్ర గోకుల జస్వంత్, కోరుకొప్పుల వెంకటేష్ గౌడ్ , మేక వెంకటేశ్వర రెడ్డి, గోపగాని యాదగిరి గౌడ్ ,ఠాకూర్ ధర్మేందర్ సింగ్, రెడ్డబోయిన రాజు,చెరుకు కనకయ్య, వరిమడ్ల బాలకృష్ణ, గంధ మల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర రోకో

**ఐనిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిట్ట నగేష్**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్ గచ్చిబౌలి లోని సెంట్రల్ యూనివర్సిటీ భూమిని ప్రైవేటు వారికి అప్పగించాలనే ప్రభుత్వ యోచన విరమించుకోవాలని సిపియం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.చిట్యాల లో బుధవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి రోడ్డు పై రాస్తారోకో, నల్ల జెండాల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 ఎకరాల యూనివర్సిటీ ప్రభుత్వ భూములను కారుచౌకగా అక్రమ పద్ధతుల్లో కొల్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కోట్లాది రూపాయల భూమిని ప్రభుత్వం బడా పారిశ్రామిక సంస్థల అధిపతులకు అప్పజెప్పడాన్ని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరే కించాలని కోరారు.సిపియం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,జిట్ట సరోజ లు మాట్లాడుతూ ఆందోళనలు చేసే యువజన, విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ అరెస్టు లు, కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భూములను యూనివర్సిటీ కి అప్పజెప్పకపోతే రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కత్తుల లింగస్వామి,అ రూరి శ్రీను, ఐతరాజు నర్సింహ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, యాదయ్య, మెట్టు నర్సింహ,అక్కెనపల్లి నాగయ్య, నెలికంటి నర్సింహ, కోనేటి రాములు, గుడిసె లక్ష్మీనారాయణ, జిట్ట స్వామి, పంది నరేష్,మాదరబోయిన వెంకన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు అర్జున్, మహేష్, గట్టయ్య, కడగంచి అందాలు, బొడ్డు బాబురావు పాల్గొన్నారు.



# ఇస్లాంలో ఇలాంటి సంఘటనలకు తావు లేదు

-గొల్లగూడెం ఈద్గా ముతవల్లి ఎం.డి. ఇలియాస్



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) ఏప్రిల్ 02 :** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై కొంతమంది నాయకులు చేసిన వ్యాఖ్యలు నిజమైన సెక్యులర్ విలువలకు వ్యతిరేకంగా ఉన్నాయి. ఇలాంటి వ్యాఖ్యలు దేశంలోని మత సామరస్యాన్ని దెబ్బతీయడం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను కూడా అవహేళన చేసేలా ఉన్నాయి. మత పరమైన వేడుకల్లో, ప్రతి మతానికి చెందిన వ్యక్తులు పాల్గొనడం సహజమే. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కూడా అదే భావనతో ఈద్గాలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రతి భారత పౌరుడికీ మతపరమైన వేడుకల్లో పాల్గొనే హక్కు ఉంది. ఎవరు ఎక్కడ ఉన్నా, మతపరమైన వేడుకల్లో భాగస్వామ్యం కావడం వారి వ్యక్తిగత హక్కు ఇస్లాం మతం కూడా ఇదే చెపుతుంది. ఎవరు ప్రార్థన స్థలాల్లోకి వచ్చినా వారిని గౌరవించాలి, ఆహ్వానించాలనే చెపుతుంది. పువ్వాడ అజయ్ కుమార్ ఈద్గాలో పాల్గొనడం, ముస్లిం సోదరులతో ఐక్యతను చాటడం ప్రజాస్వామ్య ప్రేరణకు నిదర్శనం. దీపావళి, క్రిస్మస్ వంటి పండుగలు ఏ మతానికి చెందినవైనా, సమాజంలోని ప్రతి వర్గం వాటిని జరుపుకుంటుంది. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియ చేసుకుంటారు. కానీ దురదృష్టవశాత్తు పవిత్ర రంజాన్ రోజున కొందరు వ్యక్తులు, మాజీ మంత్రి అజయ్ కుమార్ పట్ల చేసిన వ్యాఖ్యలను, గొల్లగూడ ఈద్గా ముతవల్లి మొహమ్మద్ ఇలియాస్ తీవ్రంగా ఖండించారు.

# తాటిచెట్టు మీది నుండి పడి గాయాలపాలైన గీతా కార్మికుడు..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన మామిడి మల్లేష్ గత నెల 27 మార్చ్ 2025 సాయంత్రం సమయంలో, తాటి చెట్టుపై నుండి కిందపడి తీవ్ర గాయాలపాలై, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని, ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. ప్రస్తుతం మల్లేష్ ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని, చెట్టుపై నుండి కింద పడిన కారణంగా నడుము, చేతి భాగాలు తీవ్రంగా దెబ్బ తిన్నట్లు, రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్ లు తెలిపినట్లు సమాచారం.. గీతా కార్మికులు నిరంతరం వృత్తిపరమైన పోరాటం చేస్తున్నారని, కుల వృత్తితో వారి జీవితాలు ముడిపడి ఉన్నాయని, ప్రభుత్వం ఇలాంటి కుటుంబాలను గుర్తించి న్యాయం చెయ్యాలని స్థానికులు కోరుతున్నారు.. ప్రభుత్వం నుండి అందాల్సిన పరిహారాన్ని త్వరితగతిన ఇప్పించాలని గౌడ సంఘస్తులు కోరారు..



# సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుస్తక ఆవిష్కరణ పంపిణీ కార్యక్రమం ..

ఒక నిరుపేద మహిళకు ఆర్థిక సహాయం అందజేత

సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాలను రాష్ట్రమంతా ఏర్పాటు చేయాలని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పిలుపునిచ్చారు.



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** బుధవారం రోజున శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న ముదిరాజ్ సంక్షేమ సంఘం లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుస్తకావిష్కరణ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కీర్తిశేషులు బీసీ నాయకులు జర్నలిస్టు మందుల నరసింహస్వామి కుమారుడైన శ్రీ నిశాంత్ ఈ పుస్తకాన్ని రచించడం జరిగింది ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహావీరుడు అని పేర్కొన్నారు. మొగల్ కుతుబ్షా చక్రవర్తులు అణగారిన ప్రజలను పీడిస్తూ మాన ప్రాణ లను కబళిస్తుంటే పాపన్న గౌడ్ వారిని కాపాడడం కోసమే జీవితం అంతా పోరాటం చేశాడని కొనియాడారు. గీతా కార్మికులకు కీర్తిని అందించి గోల్కొండకు రాజైన పాపన్న చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. శంకర్పల్లి చౌరస్తాలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం పెట్టాలని జిల్లా గౌడ సంఘానికి శంకర్పల్లి మండల సంఘానికి నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. జిల్లా గీతా కార్మిక అధ్యక్షులు ఉపాధ్యక్షులు శ్రీశైలం గౌడ్ రామకృష్ణ గౌడ్ రామకృష్ణ గౌడ్లు మాట్లాడుతూ పాపన్న గౌడ్ పుస్తకాన్ని రాసిన నరసింహస్వామి తనయుడు శ్రీ నిశాంత్ పేరు చిరకాల ఉంటుందని అభినందించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన శంకర్పల్లి సేవా ఫౌండేషన్ సభ్యులను నరేష్ కుమార్ ను ఎంతో ప్రశంసించారు. సామాజిక కార్యకర్త శృతి మాట్లాడుతూ పాపన్న గౌడ్ జీవిత చరిత్రలోని సాహసాలను కొనియాడారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ మరకత శివలింగ భక్తులు ఆలయ పున నిర్మాణ స్వీకారకులు గా కోటి దీపోత్సవం లో రాష్ట్ర స్థాయి అవార్డు పొందడమే గాక తెలంగాణ ప్రభుత్వం నుండి కూడా ఉత్తమ పురస్కార ప్రతిభా అవార్డును పొందిన సమాజ సేవకుడని కొనియాడారు. టీచర్ కళావతి మాట్లాడుతూ. పాపన్న గౌడ్ చరిత్రలను నేటితరం పిల్లలు అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీ జయరాం రెడ్డి జనరల్ సెక్రటరీ వేనేంద్ర చారి కోశాధికారి నరసింహ గౌడ్ సభ్యులు ఏం నాగమణి, మహేందర్ రెడ్డి, కరాటే రవి,పర్వేద , కండక్టర్ రాజు ,మాణిక్యం, మండల గౌడ సంఘం ముఖ్య నాయకులు సత్యనారాయణ గౌడ్, రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సట్ట గళ్ళ రాములు గౌడ్, శివశక్తి ప్రెసిడెంట్ సాయి కుమార్, పర్వేద గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , టీచర్ సామాజిక కార్యకర్త ప్రేమ్ కుమార్ గౌడ్, ముకుందం గౌడ్, పాండు గౌడు, రాంపాల్ , జి నారాయణ గౌడ్, ఆదిత్య, చరణ్ , విద్యార్థులు, పాల్గొన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆర్థిక సహాయం పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన పేరిట ఒక నిరుపేద మహిళకు సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించడంతో , స్పందించిన మండల జిల్లా, గీతా కార్మిక సంఘం నాయకులు శ్రీశైలం గౌడ్, రామకృష్ణ గౌడ్, పర్వేద గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, శంకర్పల్లి శ్రీనివాస్ గౌడ్ , మరికొందరు మానవత్వంతో ఆర్థిక సహాయం అందించడం విశేషం

# మహనీయుల జయంతులను సామరస్యపూర్వహక వాతావరణంలో జరపాలి"



**మహనీయుల జయంతోత్సవాల బైక్ స్టిక్కర్ ఆవిష్కరణ"**

**భువనగిరి,ఏప్రిల్ 3 (క్రైమ్ మిర్రర్):** ఈనెల 5తేదీ నుండి 14 వరకు జరిగే మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సామరస్యపూర్వహక వాతావరణంలో జరుపుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు ఆకాంక్ష్ యాదవ్ అన్నారు. మహనీయుల జయంతోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున డిసిపి ని కలిసి 5వ తేదీనుండి14వరకు నిర్వహించే కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి ఆకాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ మహనీయుల జయంతులను ప్రశాంతంగా నిర్వహించాలని నిర్వాహకులు మంచి కార్యాచరణతో ముందు కెళ్లాలని అన్నారు. మహనీయుల జయంతోత్సవాలలో భాగంగా నిర్వహించే భీమ్ యాత్ర బైక్ స్టిక్కర్లను ఆవిష్కరించి బైక్ లకు అంటించారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులు బర్రె జహంగీర్ మొహమ్మద్,ఇలియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే యాదాద్రి భువనగిరి జిల్లాలో చారిత్రాత్మకంగా జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని ఇందుకు అధికారులు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు బట్టు రామచంద్రయ్య, బర్రె జహంగీర్,దొనకొండ రాములు, బందారు రవివర్ధన్, ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, వెంకట నర్సింగ్ నాయక్, ఎం డి ఇలియాస్, సురుపంగ శివలింగం, కర్తాల శ్రీనివాస్, దర్గాయి హరిప్రసాద్, ఇటుకల దేవేందర్, దుబ్బ రామకృష్ణ, పోలిశెట్టి అనిల్ , డాకూరి ప్రకాష్, నాగరం శంకర్, బానోతు భాస్కర్ నాయక్,అందె నరేష్, అందె సాయి,

# పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 02(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల జనగాం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి, వివిధ పార్టీల నాయకులతో కలిసి ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు.ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాం ారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందదించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది అని అన్నారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,మాజీ ఎంపిటిసి సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మంచాల జంగయ్య,గడ్డం పెంటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ జానీ, ఐఎన్టీయుసి మునుగోడు



నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,ఎర్ర లక్ష్మయ్య,గడ్డం మల్లయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య, మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,సీపీఐ కార్యదర్శి కప్పల నర్సింహ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్ నాయకులు బెల్లంకొండ నర్సింహ, బైకని రాజు, తండా శ్రీను డీలర్ కొన్రెడ్డి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ.. అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి..




**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని చౌటుప్పల సిపిఎం మండల మున్సిపల్ కమిటీల కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 1974లో ఆరు సూత్రాల పథకంలో భాగంగా 2500 ఎకరాలతో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసింది అని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి విశ్వవిద్యాలయాలకు ఇస్తే ఈనాటి కాంగ్రెస్ ఆ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం మంచిది కాదన్నారు. సిపిఎం నాయకుల అరెస్టులు అప్రజాస్వామికమని, అక్రమ అరెస్టులను త్రీవంగా ఖండిస్తున్నామని అన్నారు. హెచ్ సి యు భూముల రక్షణ కోసం సిపిఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులను మండల వ్యాప్తంగా ఎక్కడికక్కడ సిపిఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని, ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం మండల మున్సిపల్ కార్యదర్శిలు గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, నాయకులుదబండారి నరసింహ, చీరక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, పొట్ట శీను, ఆకుల ధర్మయ్య, కొండే శ్రీశైలం, రత్నం శ్రీకాంత్, కొంతం శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, బాదరాజు దశరథ, ఆర్టిఏ పాషా, చికూరి ఈదయ్య, ఎండి జానీ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్, మండల నాయకులు చింతల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ డిఎస్పి రవికుమార్ ను సస్పెండ్ చేయాలని ధర్నా రాస్తా రోకో

**నూతనకల్(క్రైమ్ మిర్రర్) :** ఇటీవల మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చక్రయ్య హత్య కేసులో నిందితులకు అనుకూలంగా వ్యవహరించిన మాజీ డిఎస్పి రవికుమార్ ని సస్పెండ్ చేయాలని మిర్యాల గ్రామస్తులు, చక్రయ్య కుటుంబీకులు బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు.ఐజి కార్యాలయానికి అటాచ్డ్ చేసినప్పటికీ తిరిగి డిప్టేషన్ మీద సూర్యాపేట జిల్లాకు రప్పించడానికి ప్రయత్నిస్తున్నారని, వెంటనే రవికుమార్ ను సస్పెండ్ చేసే వరకు ధర్నాను ఆపమని భీష్మించుకొని కూర్చున్నారు.

# మెగా జాబ్ మేళా యువతకు గొప్ప అవకాశం -ఎస్ఐ కృష్ణారెడ్డి



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువ తేజం కార్యక్రమంలో భాగంగా, ఈనెల 5న శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతీ యువకుల కోసం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, కావున మర్రిగూడ మండల యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి సూచించారు.. ఈ జాబ్ మేళలో పాల్గొనే వారు పదవ తరగతి, ఇంటర్, డిప్లమా, ఫార్మసీ, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ స్థాయి విద్యార్థులు, 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వారు వారి వివరాలను మర్రిగూడ పోలీస్ స్టేషన్ లో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.. ఇట్టి జాబ్ మేళలో వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నాయని వివరించారు.. జాబ్ లో సెలెక్ట్ అయిన వారంద రికీ వారి అర్హతలను బట్టి కనీస జీతం 13000 వేల రూపా యలు ఇవ్వబడుతుందని, ఈ అద్భుత అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# దుండగుల దాడిలో తీవ్ర గాయాలు పాలైన వ్యక్తి




**క్రైమ్ మిర్రర్ , మహాదేవ్ పూర్ ప్రతినిధి :** మాహదేవ్ పూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని స్థానిక ఆర్ఎంపి వైద్యుడి పై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు ఈ దాడిలో స్థానిక డాక్టర్ శెట్టి సమ్మయ్య తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ దాటికి పాత పక్షులే కారణంఅంటూ ప్రాథమిక సమాచారం. గతంలో తన కూతురికి సంబంధించి కేసులో నిందితులే ఈ దాడికి పాల్పడినట్టు సమ్మయ్య ఆరోపన వ్యక్తం చేసారు.దీనిపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.



## రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన వాహనదారులు, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

**వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** రోడ్డు వెంట ఉన్న గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కలిగిస్తున్నట్లు, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వేములపల్లి ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని శెట్టిపాలెం, బుగ్గబావిగూడెం, వేములపల్లిలో రోడ్డు భద్రత కమిటీతో బ్లాక్ స్పాట్లను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రోడ్డు వెంట ఉన్న గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనదారులు ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలన్నారు. బ్లాక్ స్పాట్ ఏరియాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించామన్నారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వలన ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు ఉన్నారు.

## పర్వేదలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్**

**క్రైమ్ మిర్రర్ శంకర్పల్లి :** బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ గౌడ్ హాజరయ్యారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహావీరుడు అని పేర్కొన్నారు. మొగల్ కుదుబ్షా చక్రవర్తులు అణగారిన ప్రజలను పీడిస్తూ మాన ప్రాణ లను కబలిస్తుంటే పాపన్న గౌడ్ వారిని కాపాడడం కోసమే జీవితం అంతా పోరాటం చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# విద్య ఉద్యోగాలలో బీసీలకు సమాన వాటా ఇవ్వాలి

**ఢిల్లీ జంతర్ మంతర్ లో బీసీ యువజన సంఘం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్**





**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 02(క్రైమ్ మిర్రర్):** విద్య ఉద్యోగాలకు చట్టసభలలో బీసీలకు సరైన స్థానం కల్పించాలని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ అన్నారు. తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యంలో జాజుల శ్రీనివాస్ నాయకత్వంలో ఢిల్లీలో జరుగుతున్న బీసీల పోరు గర్జన జంతర్ మంతర్ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి,బీసి మంత్రులు, ఎమ్మెల్యే లతో కలిసి మునుగోడు నియోజకవర్గం నుండి వీరమల్ల కార్తీక్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు చెందిన ఓబీసీ జనాభా ధమాషా మేరకు ఉద్యోగ ఆర్థిక రాజకీయాల రంగాల్లో చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీర్మానం ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు పానుగంటి విజయ్, లక్ష్మణ్ యాదవ్,బండి వెంకట్, అంతటి రాజు, అనిల్, మధు, సాయి, నాగరాజ్ పాల్గొన్నారు

## వేములపల్లి నిరుద్యోగ యువతీ, యువకులకు గుడ్ న్యూస్

**జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా**

**అధిక సంఖ్యలో తమ నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాలు పొందాలి**

**మండల ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను వేములపల్లి పోలీస్ స్టేషన్ ప్రతి గ్రామం నుండి కనీసం 20 మంది పైగా నిరుద్యోగ యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాలు పొందాలని మండల ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిషన్ పరివర్తన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తారీఖున నల్గొండ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతీ,యువకుల కోసం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాలు పొందాలని కోరారు.

**జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు చేయవలసింది**

1. కనీస విద్య అర్హత 10వ తరగతి ఉండి వారి యొక్క వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు పరుచుకోవాలి.
2. వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నాయి.
3. జాబ్ లో సెలెక్ట్ అయిన వారందరికీ వెంటనే అపాయింట్మెంట్ లెటర్, శాలరీ ప్యాకేజ్ తో ప్రకటించ బడుతుంది.







## మర్రిగూడలో డీఎల్పీఓ ఆకస్మిక తనిఖీ.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** దేవరకొండ డీఎల్పీఓ శంకర్ నాయక్ మర్రిగూడ మండలాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండల పరిధిలోని తమ్మడపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, సేగ్రిగేషన్ షెడ్డు, నర్సరీ, గ్రామపంచాయతీ రికార్డ్ లను తనిఖీ చేసారు.. అనంతరం మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశములో పంచాయతీ కార్యదర్శులు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, అదేవిధంగా సమయ పాలన పాటించాలని, తగు సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మునయ్య, ఎంపివో రవి, సిబ్బంది పాల్గొన్నారు..

## ఈ నెల 5 న నల్గొండ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో మెగా జాబు మేళా

**నిరుద్యోగులు ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి**

**నాంపల్లి ఎస్సై ఎం శోభన్ బాబు**



**క్రైమ్ మిర్రర్ నాంపల్లి :** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 5 న జిల్లా కేంద్రంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. నాంపల్లి మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులు 10 వ తరగతి, ఇంటర్ డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, బీటెక్, పిజి పూర్తి చేసిన నిరుద్యోగులకు ఇది ఒక మంచి అవకాశం అని నాంపల్లి సబ్ ఇన్ స్పెక్టర్ మొగుళ్ల శోభన్ బాబు తెలిపారు. అర్హులైన ప్రతి గ్రామం లో వున్న నిరుద్యోగ యువతీ యువకులు వచ్చి పోలీస్ స్టేషన్ లో తమ పేరును నమోదు చేసుకోవాల్సిందిగా సూచిస్తూ ఈ అద్భుతమైన అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆరు గ్యారెంటీలంటు ప్రజలను మోసం చేసిర్రు

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి**



**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 02(క్రైమ్ మిర్రర్)** కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి ప్రజలకు మేలు చేయకుండా మోసం చేశారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజల నుండి దరఖాస్తుల సేకరణ చేపట్టిన కార్యక్రమానికి ఆయన విచ్చేసి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళలకు వృద్ధులకు పెన్షన్ ఇలాంటి బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో ప్రజల తరపున పోరాటాల నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం పుట్టపాక,మర్రిబాయి తండాలల్లో కూడా దరఖాస్తుల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,జక్కులి రాజు యాదవ్,భాస్కర నరసింహ గౌడ్, వంగరి రఘు, సంపతి సుధాకర్, గణేష్, గోధుమ గడ్డ జంగారెడ్డి, నెల్లికంటి శ్రీశైలం, నరసింహ, భద్రయ్య, చందర్, బండమీది కిరణ్, సుర్వి లింగస్వామి, గోధుమ గడ్డ వెంకట్ రెడ్డి, ఈదుల లింగస్వామి, శివశంకర్, నరసింహ, రాజేందర్, వినయ్, సంతోష్, రాజు, లింగస్వామి, ఎలిజాల శ్రీను, గుండె మల్లేష్, శివమణి, బోడ శివ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం తలసేమియా వ్యాధి నివారణకు చర్యలు ముమ్మరం చేయాలి



**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్(ఏసీఎఫ్) అధ్యక్షులు వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నర్సింహ్మ, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను కలిశారు. తలసేమియా వ్యాధితో భాధపడుతున్న వారికి ప్రభుత్వం అండగా నిలిచి వారిని ఆదుకోవాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వినయ్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో చాలా మంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారన్నారు. తలసేమియా అనేది వారసత్వంగా వచ్చే రక్త రుగ్మత, దీనిలో శరీరం తగినంత హిమోగ్లోబిన్‌ను తయారు చేయలేకపోతుందన్నారు. మన శారీరక లక్షణాలు చాలా వరకు మన తల్లిదండ్రుల నుంచి తీసుకునే జాన్యువుల ద్వారా సంక్రమిస్తాయన్నారు. తలసేమియాతో బాధపడుతున్న వారికి తరచుగా రక్తమార్పిడి చేయాల్సి ఉంటుందన్నారు. శివరాంపల్లిలోని తలసేమియా అండ్ సికెల్ సెల్ సోసైటీ ఆస్పటల్, రీసెర్చ్ సెంటర్‌లో తలసీమియా వ్యాధితో బాధపడుతున్న వారికి చికిత్స అందిస్తున్నారన్నారు. ఈ వ్యాధి నివారణకు తల్లిదద్రులు ప్రెగ్నెంసీ ముందు రక్త పరీక్ష చేయించుకోవడం అతి ముఖ్యమైందన్నారు. కానీ చాలా మంది ఈ వ్యాధి గుర్తించి తెలియకపోవడం వల్ల సజరైన అవగాహన లేకపోవడం వల్ల, తగు జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నారు. శివరాంపల్లిలోని ఆసుపత్రికి వచ్చి పరిశీలించి వారికి అండగా నిలవాలని కోరామన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నదీమ్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లి నిరుద్యోగ యువతీ, యువకులకు గొప్ప అవకాశం

**జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఈ నెల 5న మెగా జాబ్ మేళా**

**అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించాలి**

**మండల ఎస్ఐ ఎస్. కృష్ణయ్య**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను మాడుగులపల్లి పోలీస్ స్టేషన్ ప్రతి గ్రామం నుండి నిరుద్యోగ యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాలు పొందాలని మండల ఎస్ఐ ఎస్ కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిషన్ పరివర్తన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తారీఖున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నల్గొండ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతీ,యువకుల కోసం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాలు పొందాలని కోరారు.

**జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు చేయవలసింది**

1. కనీస విద్య అర్హత 10వ తరగతి ఉండి వారి యొక్క వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు పరుచుకోవాలి.
2. వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నాయి.

## గెలుపోటములు క్రీడా స్ఫూర్తి తో తీసుకోవాలి :

**బ్యాడ్మింటన్ మాజీ ఇంటర్నేషనల్ కోచ్ భాస్కర్ బాబు**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** క్రీడాకారులు గెలుపు ఓటములు క్రీడా స్ఫూర్తితో తీసుకున్నప్పుడే క్రీడల్లో రాణిస్తారని మాజీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ కోచ్ భాస్కర్ బాబు పేర్కొన్నారు. అకాడమీ నిర్వాహకులు పిల్లలమర్రి రమేష్, రఘు ఆధ్వర్యంలో బుధవారం నాగోల్ లోని భాస్కర్ బాబు ఆర్ త్రి బ్యాడ్మింటన్ అకాడమీ ని భాస్కర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా తీసుకున్నప్పుడే వారు మరింతగా క్రీడల్లో రాణిస్తారని అన్నారు. అలాగే క్రీడలతో పాటు చదువులో రాణించినప్పుడు ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. ఈ కంప్యూటర్ యుగంలో తల్లిదండ్రులు తమ పిల్లలని సెల్ఫోన్లకు అంకితం కాకుండా క్రీడా మైదానానికి ఉదయం, సాయంత్రం పంపుతూ ఇష్టమైన క్రీడల్లో తప్పనిసరి పాల్గొనేలా చూస్తూ తమ పిల్లలు ఆరోగ్యవంతులుగా రాణిస్తారని తెలిపారు. అనంతరం అర్చకులు క్రీడాకారులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.






## రైతుల దాహార్తి కై ప్రతి షెడ్డులో తాగునీటి సౌకర్యం..

**శంకర్ పల్లి ఏఎంసి వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్..**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో గల మూడు షెడ్లలో రైతుల కొరకు త్రాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాసేపు చంద్రమోహన్ తెలిపారు. బుధవారం ఆయన ఏఎంసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శంకర్ పల్లి మార్కెట్ లో ఉల్లిగడ్డ సీజన్ మొదలైందని చెప్పారు. ఉల్లిపాయలు తీసుకువచ్చే రైతుల కొరకు, వ్యాపారస్తులకు ప్రతి షెడ్ లో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ఉల్లిపాయలు సీజన్ 3 నెలల వరకు ఉంటుందని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎండి. సర్ తాజ్, కె. సుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## పోరాట యోధుడు సర్వాయి పాపన్న: శంకర్‌పల్లి పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సట్టగళ్ల సత్యనారాయణ గౌడ్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని సట్టగల సత్యనారాయణ గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురష్కరించుకొని బుధవారం శంకరపల్లి మున్సిపల్ పరిధిలో గల కల్లు దుకాణం ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో జన్మించిన సర్వాయి పాపన్నగౌడ్ కులవృత్తి చేసుకుంటూ జీవించేవాడని చెప్పారు. తురుష్క, మొగలుల పాలనలో సైనికుల ఆగడాలను ఎదిరించి గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా యాస జనతా రెడ్డి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాస జనతా రెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ నియామక పత్రం బుధవారం అందజేశారు. సందర్భంగా యాస జనతా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షునిగా నియామకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి,జన్నారెడ్డి వివేక్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.